సాక్షి
పశ్చిమగోదావరి

గురువారం ౹ 2 ౹ మే ౹ 2024





ఉరిమే ఉత్సాహం.. అభిమానుల కేరింతలు



జగనన్నకు జేజేలు.. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటరు సమీపంలో సీఎం జగన్ ప్రచార సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

విజయం మనదే.. ఏలూరులో అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం జగన్

ఏలూరు.. జనహోరు

హేలాపురి.. అభిమానఝురి

- జననేతకు నీరా'జనం'
- మండుటెండలోనూ భారీగా వచ్చిన జనం
- ఫైర్‌స్టేషన్ సెంటరు సమీపంలో సీఎం జగన్ ప్రసంగం
- ఆళ్ల నాని, కారుమూరి సునీల్‌ను ఆశీర్వదించండని పిలుపు
- జయహో జగన్.. అంటూ ప్రజల మద్దతు

కారుచీకట్లలో కాంతిరేఖలా.. వెలుగులు నింపే సూరీడై.. కదిలొచ్చిన జననేత కోసం.. ఏలూరు జనసంద్రాన్ని తలపించింది. మండుటెండలోనూ సంక్షేమ సారథికి నీరా'జనాలు' అర్పించింది. అవ్వాతాతలకు అండగా.. యువత భవిష్యత్తుకు భరోసాగా.. మహిళా సాధికారత లక్ష్యంగా.. అన్నదాతలకు తోడుగా.. పేదలకు మరింత మేలు చేసేలా.. ప్రజల ఆకాంక్షలు ఫలించేలా.. నేనున్నానంటూ ఎన్నికల ప్రచార సభకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అఖండ స్వాగతం పలికింది. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగానికి ఆద్యంతం జనాలు జేజేలు పలికారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ ప్రణమిల్లారు.



మా నమ్మకం నువ్వే జగన్.. యువత ఉత్సాహం

• నా కష్టంలోనూ ఆళ్ల నాని నా చేయి వదల్లేదు



సీఎం జగన్ ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల నానిని ప్రజలకు పరిచయం చేస్తూ.. నాని నా కష్టంలోనూ ఎప్పుడూ నా చేయి విడవలేదు, నాకు మంచి స్నేహితుడు, నానిలో మంచితనం ఉంది, అయనకి ఓట్లు వేసి గెలిపించండని కోరారు. ఈ క్రమంలో ఆళ్ల నాని ఉద్వేగానికి గురయ్యారు.

• నా తమ్ముడు కారుమూరి సునీల్

ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ పోటీ చేస్తున్నాడు. యువకుడు, ఉత్సాహవంతుడు, మంచి చేస్తాడని నమ్మకం నాకు ఉంది, చల్లని దీవెనలు ఆశీస్సులు నా తమ్ముడైన సునీల్‌పై ఉంచండి, సునీల్‌ను మంచి మెజార్టీతో గెలిపించండి అని సీఎం జగన్ కోరారు.



సాక్షి ప్రతినిధి,ఏలూరు: జయహో జగన్.. సీఎం.. సీఎం..నినాదాలతో ఏలూరు దద్దరిల్లింది. భగభగలాడుతున్న ఎండ వేడిమిని కూడా లెక్కచేయకుండా అశేష జనవాహిని జననేతను చూసేందుకు తరలివచ్చింది. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పోటెత్తడం విశేషం. జనసందోహం నడుమ బుధవారం ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటరు సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. పేదలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికల సంగ్రామంలో చంద్రబాబు మోసాలకు గట్టిగా గుణపాఠం చెప్పడానికి మీరంతా సిద్ధమేనా అని సీఎం జగన్ ప్రశ్నించిన క్రమంలో సిద్ధం.. సిద్ధం అంటూ ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

జనసంద్రంగా.. ఏలూరు నగరం జనసంద్రంగా మారింది. నగరంలోని 50 డివిజన్లు, ఏలూరు రూరల్ నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సభకు హాజరయ్యారు. మధ్యాహ్నం 3 గంటలకు సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసింది. వేదిక వద్ద జగన్ ప్రచార గీతాలకు అభిమానులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. సీఎం జగన్ ఏలూరు సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాల గ్రౌండ్స్‌కు హెలికాప్టర్‌లో వచ్చారు. అక్కడి నుంచి కాన్వాయ్‌లో సాయంత్రం 4.40 గంటలకు మేమంతా సిద్ధం సభ బస్సు వద్దకు చేరుకున్నారు.

రెస్పాన్స్.. అదుర్స్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా ఆద్యంతం ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. సీఎం జగన్ తన ప్రసంగంలో ప్రజలను ప్రశ్నలు వేస్తుండగా వాటికి చేతులు ఊపుతూ సమాధానం చెబుతూ ఆయన్ను అనుకరించారు. చంద్రబాబుపై సీఎం జగన్ వేసిన పంచులకు వైఎస్సార్‌సీపీ కేడర్ నుంచి రెస్పాన్స్ అదిరింది. చంద్రబాబు హయాంలో మీకు పథకాలు ఏమైనా అందాయా అంటూ అడగ్గా చేతులు ఊపుతూ లేదంటూ సమాధానమిచ్చారు. ఆయన ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు ఆసక్తిగా వినడంతో పాటు చంద్రబాబుకు చురకలు వేయగా ఈలలు, నినాదాలతో మద్దతు తెలిపారు. సీఎం సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బాయ్యచౌదరి, దూలం నాగేశ్వరరావు, మేకా వెంకట ప్రతాప అప్పారావు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, గోరుముచ్చు గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అడుగడుగునా బ్రహ్మరథం

ఏలూరు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సీఎం జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సభ ముగిసిన అనంతరం ఆయన ప్రజలకు బస్సులో నుంచే అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సీఎం జగన్‌ను చూసేందుకు వేలాదిగా తరలివచ్చిన జనం బస్సును కదలకుండా ఆయన్ను చూసేందుకు ఎగబడ్డారు. వీడియోలు, ఫొటోలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు. సభావేదిక వద్ద నుంచి ఆయన బస్సు వెంట యువత, అభిమానులు పరుగులు తీస్తూ హెలీప్యాడ్ ప్రాంతం వరకు వెళ్లారు. ఇక నగరంలోని రోడ్ల వెంబడి సీఎం జగన్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపించారు. బారులు తీరి వీడియోలు తీసుకుంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

చంద్రబాబు, పవన్ మోసపు హామీలు నమ్మొద్దు

ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచించి సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమిలో ముగ్గురిది తలోదారి ఉంటుందని, వారు ఇచ్చే హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు. కూటమిలోని ముగ్గురిలో ఒక పార్టీ మేనిఫెస్టోతో తమకు సంబంధం లేదంటూ చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. పవన్‌కల్యాణ్ కేవలం డబ్బులు కోసమే రాజకీయాలు చేస్తున్నారే తప్ప, ప్రజల సంక్షేమం ఆయనకు పట్టదని విమర్శించారు. తాను యువకుడిని అని, మీలో ఒకడిని అని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా అభివృద్ధికి తనకంటూ ప్రత్యేక ప్రణాళిక ఉందని స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కారుమూరి సునీల్ అభ్యర్థించారు.

రేపు నరసాపురంలో సీఎం జగన్ సభ



హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 3న నరసాపురంలో పర్యటించనున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. సీఎం పర్యటన అధికారికంగా ఖరారయ్యిందన్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని ప్రకాశం రోడ్డులో నిర్వహించే ఎన్నికల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని చెప్పారు. సీఎం పర్యటనకు సంబంధించి హెలీప్యాడ్ ప్రాంతాలను పోలీస్, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. పట్టణంలోని టేలర్ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలోని లేఅవుట్ ప్రాంతాలను పరిశీలించారు. సీఎం హెలికాప్టర్‌లో హెలీప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి కారులో బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారన్నారు. సభ అనంతరం ఉదయం 10.30 గంటలకు హెలీకాప్టర్‌పై తిరుగు ప్రయాణమవుతారని చీఫ్ విప్ ముదునూరి వివరించారు.



ఓ అక్క ఆనందం.. ఈల వేస్తూ..



బారులు తీరిన అభిమానం.. సీఎం జగన్ రాక కోసం ఎదురుచూస్తున్న అభిమానులు



సీఎం.. సీఎం.. జేజేలు పలుకుతూ..

క్లుప్తంగా

మావుళ్లమ్మ సన్నిధిలో సినీ నటి ఈషా రెబ్బా



శ్రీమావుళ్లమ్మ సన్నిధిలో సినీ నటి ఈషా రెబ్బా, దర్శకుడు తరుణ్‌భాస్కర్

భీమవరం (ప్రకాశం చౌక్) : పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్లమ్మవారిని సినీనటి ఈషా రెబ్బా (అరవింద సమేత ఫేం), దర్శకులు తరుణ్ భాస్కర్ (మీకు మాత్రమే చెబుతా ఫేం) బుధవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. మలయాళ చిత్రం జయజయజయహే తెలుగు వెర్షన్‌లో ఈషా రెబ్బ నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రాజమండ్రి, భీమవరం ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న నేపథ్యంలో వారు అమ్మవారిని దర్శించుకున్నారు.

గోడౌన్‌లో అగ్నిప్రమాదం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక కెనాల్ రోడ్డులో ఉన్న గోడౌన్‌లో అగ్నిప్రమాదం జరిగి సంచులు, పాత కలప దగ్ధమయ్యాయి. అగ్నిమాపక శాఖ అధికారి జానకీరామ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం రాత్రి సంచుల గొడౌన్ దగ్ధమవుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. వెంటనే తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చామన్నారు. పక్కనే కొన్ని సంచుల గొడౌన్‌లు ఉండటంతో మంటలు వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చామన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. యజమానులు నిమ్మకాయల రామచంద్రమోహన్‌కి చెందిన పాత సంచుల గోడౌన్, కనుమూరి రామకృష్ణంరాజులకు చెందిన గోడౌన్‌లో ఈ ప్రమాదం జరిగిందని, నష్టం విలువ

ప్రచార పర్వం

ప్రచారం.. ముమ్మరం



పెంటపాడు : అలంపురం వద్ద రోడ్‌షోలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ, చిత్రంలో పసల కనకసుందరరావు, వడ్డి రఘురామ్



తణుకు టౌన్ : మండపాకలో ఎన్నికల ప్రచారంలో ఓట్లను అభ్యర్థిస్తున్న మంత్రి, తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ప్రచారం ముమ్మరం సాగుతోంది. సంక్షేమ పాలనతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ అభ్యర్థులు ప్రచారం చేశారు. మహిళలు, రైతులు, కార్మికులు, వ్యాపారులను కలిసి మద్దతు కోరారు. ఎన్డీయే కూటమి బూటకపు హామీలతో కూడిన మేనిఫెస్టోను నమ్మవద్దని, గతంలో జనసేన మద్దతుతో గెలిచిన టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను అమలు చేయలేదని, ఇప్పుడు కూడా అలవికాని హామీలతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు.

– సాక్షి, నెట్‌వర్క్



భీమవరం (ప్రకాశం చౌక్) : భీమవరం 36 వార్డులో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్



పెనుగొండ: ఆచంటలో ధాన్యం పట్టుబడులు చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు 28వ వార్డులో మహిళకు నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు



కాళ్ల : జువ్వలపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు



నరసాపురం రూరల్ : లక్ష్మణేశ్వరం ప్రచారంలో ఓ వృద్ధురాలి పలుకరిస్తున్న నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు

వైఎస్సార్ సీపీలోకి ఊపందుకున్న వలసలు

భీమవరం: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం కొమరాడ, వీరవాసరం మండలం తోలేరు గ్రామాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే గ్రంధి ఆహ్వానించారు.

పెనుగొండలో..

పెనుగొండ: పెనుగొండలో బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన నాయకులు తూర్పుపాలెంలోని కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిలో కూనపరెడ్డి వెంకటేశ్వరరావు, కొండదాసు ఏసు, గంటా రెడ్డియ్య, పిల్లి వేణుమాధవ్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ఏడిద కోదండ చక్రపాణి, గాజుల బులిపుల్లారావు, గంటా రాజు, కుడిపూడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కారుమూరి సమక్షంలో..

తణుకు టౌన్: మండపాకకు చెందిన జనసేన పార్టీ నాయకుడు విడివాడ శ్రీను వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం గ్రామంలో మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో శ్రీను వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ముదునూరి సమక్షంలో..

నరసాపురం రూరల్ : నరసాపురం పొన్నపల్లికి చెందిన జనసేన, తెలుగుదేశం పార్టీల నుంచి 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రసాదరాజు సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ప్రసాదరాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొప్పర్రుకు చెందిన జనసేన నాయకుడు తణుకుల చరణ్, తన అనుచరులు పదిమందితో కలిసి ఎమ్మెల్యే ప్రసాదరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ప్రసాదరాజు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పీవీఎల్ సమక్షంలో..

కాళ్ల : ఆకివీడు మండలం కోళ్లపర్రు గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన యండపల్లి రామారావు, కుమారుడు యండపల్లి శ్రీనివాస్, కార్యకర్తలు సుమారు 30 మంది కాళ్ల మండలం పెద అమిరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు సమక్షంలో పార్టీలో చేరారు. ఆకివీడు జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకటరాజు, మోటుపల్లి గంగాధర్, కేశిరెడ్డి మురళీ, వాడపల్లి జగన్, అల్లూరి నాగరాజు, నాగేశ్వరరావు, కటికతల యేసయ్య, షద్రక్కు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు 18వ వార్డులో బుధవారం టీడీపీ నాయకుడు పసుపులేటి రమేష్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మహిళల పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వార్డు ఇన్‌చార్జ్ రామాంజుల చినమధు, పార్టీ నాయకులు ఖండవల్లి వాసు, రామాంజుల చినమధు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముదునూరి సమక్షంలో పార్టీలో చేరిన కొప్పర్రు జనసేన నేత తణుకుల చరణ్, అనుచరులు



తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజు సమక్షంలో పార్టీలో చేరిన బీజేపీ, ఇతర పార్టీల నాయకులు



భీమవరంలో గ్రంధి సమక్షంలో పార్టీలో చేరిన జనసేన నాయకులు



ఎమ్మెల్యే ముదునూరి సమక్షంలో పార్టీలో చేరిన పొన్నపల్లి టీడీపీ, జనసేన నేతలు



కలిసిపూడి టీడీపీ నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న పీవీఎల్



పాలకొల్లులో మహిళలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపి



మండపాకలో మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరిన జనసేన నాయకుడు విడివాడ శ్రీను

చెరువులో మునిగి బాలుడి మృతి



మృతదేహం జాడ కోసం చేపట్టిన గాలింపు చర్యలను పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



ఇరగవరంలో చెరువులో నుంచి బాలుడి మృతదేహాన్ని బయటకు తీస్తున్న దృశ్యం

ఇరగవరం: తామర పువ్వుల కోసం చెరువులోకి దిగిన ఓ బాలుడు నీటిలో మునిగి మృతి చెందాడు. ఎస్సై డి.ఆదినారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోటేరు గ్రామానికి చెందిన రెడ్డిమిల్లి ప్రసాద్, నిర్మల దంపతుల కుమారుడు రెడ్డిమిల్లి రక్షిత రాజు (9), అతని స్నేహితుడు మురాల మహీంద్ర బుధవారం ఉదయం ఇంటి ఆడుకునేందుకు, తామర పువ్వుల కోసం ఇరగవరం పంచాయతీ వద్ద ఉన్న ఊర చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ఆడుకుంటూ చెరువులో ఉన్న తామర పువ్వులు కోయడానికి చెరువులోకి దిగారు. తామర పువ్వులు కోస్తూ పక్కనే ఉన్న బాల్ తీసుకోవడానికి ఇంకా ముందుకు వెళ్లగా రక్షిత రాజు లోతులోకి వెళ్లి మునిగిపోతుండగా, అది గమనించిన మురాల మహీంద్ర అతన్ని రక్షించే ప్రయత్నం చేశాడు. అయితే మహీంద్ర కూడా మునిగిపోతూ కేకలు వేయగా స్థానికులు స్పందించి పొడవుగా ఉన్న కర్ర వారికి అందించగా మహీంద్ర అది పట్టుకుని బయటకు వచ్చి ప్రాణలు కాపాడుకున్నాడు. కర్ర అందుకోలేక రక్షిత రాజు నీట మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు రాజు మృతదేహన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలుడి మృతితో గోటేరులో విషాదఛాయలు అలుముకున్నాయి. రోజూ ఆడుతూ పాడుతూ తిరిగే తన కుమారుడు ఇక లేడనే విషయాన్ని జీర్ణించుకోలేక తల్లి నిర్మల కన్నీరుమున్నీరైంది. తండ్రి ప్రసాద్ దుబాయ్‌లో ఉండటంతో కుమారుడి మృతి విషయం తెలియజేసేది ఎలా అంటూ గుండెలవిసేలా రోదిస్తున్నారు.

మానవత్వం చాటిన మంత్రి కారుమూరి

బాలుడి మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎన్నికల ప్రచారాన్ని సైతం పక్కన పెట్టి అధికారులు, గజ ఈతగాళ్లను అప్రమత్తం చేసి చెరువులో బాలుడి మృతదేహం వెలికితీసే వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. బాలుడి మృతికి సంతాపం తెలిపారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భవిష్యత్‌లో ఇటువంటి ప్రమాదలు పునరావృతం కాకుండా ఐరన్ ఫెన్సింగ్‌ను చెరువుకు మరింత దగ్గరగా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. బాలుడి కుంటుంబాన్ని పరామర్శించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, నాయకులు జుత్తిగ కిషోర్, ఇరగవరం, గోటేరు గ్రామస్తులు ఉన్నారు.

ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్స్ పనితీరు కీలకం

కలెక్టర్ సుమిత్ కుమార్



భీమవరం: ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్స్ నిశిత పరిశీలన ఎంతో కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లకు బుధవారం భీమవరంలో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యత, పారదర్శకంగా సూక్ష్మ దృష్టితో నిర్వహించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగానే జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఐఏఎస్ అధికారులు ఎం.దీప, ఎల్.నిర్మల్‌రాజ్ నియమితులయ్యారన్నారు. సూక్ష్మ పరిశీలకులు కేంద్ర ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి మైక్రో అబ్జర్వర్లకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించాలి అనే వివరాలను పోలింగ్ తేదీకి ముందుగా తెలియజేస్తామన్నారు. ట్రైనింగ్స్ విభాగం నోడల్ అధికారి కేసీహెచ్ అప్పారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భార్యను కడతేర్చిన భర్త

కుటుంబ కలహాల నేపథ్యంలో కత్తిపీటతో నరికి హత్య



హత్యకు గురైన ఝాన్సీ

జంగారెడ్డిగూడెం రూరల్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ భర్త చేతిలో దారుణహత్యకు గురైంది. కత్తిపీటతో నరకడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచింది. వివరాలిలా ఉన్నాయి. బుట్టాయిగూడెంకు చెందిన బొబ్బర వంశీ, జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురానికి చెందిన ఝాన్సీ (38) 20 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి రుషి, చెర్రి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వంశీ తాపీ పని చేస్తుండగా, ఝాన్సీ పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో టైలర్‌గా పనిచేస్తోంది. కొంత కాలంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. వంశీ చెడు వ్యసనాలకు లోనై తరచూ భార్యతో గొడవలు పడుతున్నాడు. ఈ గొడవల వల్ల వారం రోజులుగా ఝాన్సీ ఆస్పత్రికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటోంది. బుధవారం ఇంట్లో ఉన్న తన ఇద్దరు పిల్లలకు వంశీ ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లి ఆడుకోమని చెప్పి పంపించేశాడు. తరువాత భార్య ఝాన్సీ పీకపై కత్తితో నరికి హత్య చేశాడు. అనంతరం వంశీ ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి పరారయ్యాడు. చుట్టుపక్కల వారు వంశీ ఇంటి వద్ద అలికిడి లేకపోవడంతో అనుమానం వచ్చి ఝాన్సీ సోదరుడు శోభన్‌బాబుకి సమాచారం ఇచ్చారు. ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించి తలుపులు పగులగొట్టి ఇంటిలోకి వెళ్లి చూడగా రక్తపు మడుగుల్లో ఝాన్సీ ఉండటాన్ని గమనించారు. తల్లి మృతదేహాన్ని చూసిన ఇద్దరు కుమారులు కన్నీంటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న జంగారెడ్డిగూడెం ఎస్సై జ్యోతి బాస్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వంశీ చెడువ్యసనాలకు లోనవడంతో పాటు, అప్పులు ఎక్కువయ్యాయని బంధువులు చెబుతున్నారు. ఇటీవల నిర్మించుకున్న ఇంటిని అమ్మి వేస్తానని వంశీ అనడం, భార్య ఝాన్సీ వద్దనడంతో కొంత కాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఎస్సై జ్యోతిబాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొబ్బరి చెట్టు పడి ఇద్దరికి గాయాలు

యలమంచిలి: కుమ్మరిపాలెంలో కొబ్బరి చెట్టు విరిగిపడి ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో కోదండ రామాలయంలో వార్షికోత్సవం సందర్భంగా ఏకాహ భజనలు జరుగుతున్నాయి. ఈ భజనకు కాంద్రేకుల పవన్, కుడక అజయ్ అనే యువకులు సౌండ్ బాక్సుల ఏర్పాట్లు చేశారు. వీరిద్దరూ సౌండ్ బాక్స్‌ల వద్ద ఉండగా ఒక్కసారిగా కొబ్బరిచెట్టు విరిగిపడింది. సౌండ్ బాక్సుల ధ్వని వలన చెట్టు విరిగిన శబ్ధం వీరికి వినపడలేదు. చెట్టు విరిగి మీద పడడంతో పవన్ తలకు, భుజానికి బలమైన గాయాలయ్యాయి. అజయ్‌కు స్వల్ప గాయమైంది. ప్రమాదం జరిగిన వెంటనే ఆలయ కమిటీ సభ్యులు తోట సుబ్బారావు, వాస్కూరి త్రిమూర్తులు, కుడక ప్రసాద్ వీరిని పాలకొల్లు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అజయ్‌కు స్వల్ప గాయాలు కావడంతో ప్రథమ చికిత్స చేసి ఇంటికి పంపారు. పవన్ తలలో రక్తస్రావం కావడంతో ప్రథమచికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

కొడుకు చేతిలో తల్లి హతం

ఏలూరు టౌన్: చెడు వ్యసనాలకు బానిసైన ఓ కొడుకు దాష్టికానికి ఓ తల్లి బలైంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు వన్‌టౌన్ దొంగల మండపం ప్రాంతంలో యాదవుల సందులో డొక్కా కృష్ణవేణి (62) తన కుమారుడు హరికృష్ణతో జీవిస్తోంది. భర్త వీరన్న చనిపోగా, అమె ముగ్గురు కుమార్తెలకు వివాహం చేసి పంపింది. కొడుకు హరికృష్ణతో కలిసి సొంతింటిలోనే నివాసం ఉంటోంది. ఈ నేపథ్యంలో మే ఒకటో తేదీన కృష్ణవేణికి పెన్షన్ సొమ్ము రావటంతో ఆ డబ్బులు ఇవ్వాలంటూ ఆమెను కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. గోడకు తలను కొట్టటంతోనే కృష్ణవేణి చనిపోయిందని చెప్పారు. ఏలూరు వన్‌టౌన్ సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ ఎన్.లక్ష్మణబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

క్లుప్తంగా

మేలు చేసిన వారిని మర్చిపోవద్దు


గుబ్బలవారి పాలెంలో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులతో మంత్రి కారుమూరి

ఇరగవరం: రాష్ట్రంలో ఐదేళ్ల కాలంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎంతో మేలు చేశారని, మేలు చేసిన వారిని మర్చిపోవద్దని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం ఇరగవరం మండలం గుబ్బలవారి పాలెంలో కత్తవపాడుకు చెందిన పలువురు జనసేన నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మంత్రి కారుమూరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించిన ప్రజా సంక్షేమ పాలన కొనసాగితేనే ప్రతి పేద కుటుంబం సుభిక్షంగా, ధైర్యంగా జీవనం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలందరూ మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు జవ్వాది సురేష్, సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, మామిడిశెట్టి శ్రీనివాస్, అయినమిల్లి రఘు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల్ని అరికడదాం

తాడేపల్లిగూడెం (టీఓసీ) : పరిసరాల పరిశుభ్రతే వ్యాధులకు అడ్డుకట్ట, దోమ కుట్టరాదు, పెరగరాదు, దోమ తెరలు వాడదాం, దోమ కాటు నుంచి రక్షణ పొందుదాం అంటూ ఫ్రై డే డ్రై డే కార్యక్రమాలలో భాగంగా బుధవారం పట్టణ ఆరోగ్య కేంద్రం వీకర్స్ కాలనీ పరిధిలో 1, 2 వార్డులలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు మలేరియా సబ్ యూనిట్ పరిధిలో జరిగాయి. కుటుంబ సర్వేలు, కీటక జనిత ప్రదేశాలు గుర్తించడంలో సిబ్బందికి అవగాహన, క్షేత్ర స్థాయి పరిశీలనలు జరిగాయి. హెల్త్ అధికారి వై.వి.లక్ష్మణరావు మాట్లాడుతూ నిరంతరం డ్రై డే, ఫ్రై డేలు జరగడం ద్వారా దోమల నియంత్రణ చేయవచ్చునని తెలిపారు. దోమల నియంత్రణను అందిరి బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య కార్యదర్శులు జయ మేరీ, కరుణ జ్యోతి, ఎం.దుర్గ, సహాయకులు కాంతారావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణికి న్యాయం చేయాలంటూ తల్లిదండ్రులు బైఠాయింపు


శ్రావణి ఇంటి ముందు బైఠాయించిన తల్లిదండ్రులు, బంధువులు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన లక్కోజు నాగ శ్రావణి హత్యకు గురైన సంఘటన విదితమే. ఈ సందర్భంగా బుధవారం జగన్నాథపురంలోని ఆమె నివాసంవద్ద శ్రావణి భౌతికకాయంతో తల్లిదండ్రులు బైఠాయించారు. తమ కుమార్తె మృతికి కారకులైన వారందరినీ అరెస్టు చేయడంతో పాటు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు, బంధువులు అక్కడకు చేరుకుని మద్దతుగా నిలిచారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక కోర్టు సముదాయం భవనాలు వద్ద పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రంను జిల్లా జడ్జి ఎస్కేఎస్ భాషా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు, కక్షిదారులకు, కోర్టు సిబ్బందికి, గుమాస్తాలకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ఎంతో ఉపయుక్తం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ఎస్.సూర్య కిరణ్ శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.అన్నమణి, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.అరుంధతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దూలం వెంకట విజయకుమార్, ఉపాధ్యక్షుడు కంకట శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి మల్లిడి గీతారెడ్డి, కోశాధికారి పి.రత్నదీప్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ నారాయణ స్వామి, గ్రంథాలయ సెక్రటరీ ఎం.శ్రీనుబాబు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

తణుకులో మేడే వేడుకలు

తణుకు: మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కులు, చట్టాల పరిరక్షణకు సంఘటిత పోరాటాలకు సమాయత్తం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా బుధవారం తణుకులో సురాజ్య భవన్ వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, ఏపీ సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సావారపు దేవీ, అక్కమాంబ టెక్స్ టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ యూనియన్ కార్యదర్శి దాకే ముసలయ్య, దేవ పెద్దిరాజు, అట్రు వెంకట్రావు, అనంత విక్రమ్, ఎం.గోపాలకృష్ణ, గరగ శ్రీనివాస్ ఆధ్వర్యం వహించారు.

బీసీ వర్గాల్లో వైఎస్సార్ సీపీ జోష్



తణుకులో బీసీ ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ కౌరు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ తమ్మయ్య తదితరులు (ఫైల్), హాజరైన బీసీవర్గాలు (ఫైల్)

- ఆత్మీయ సమావేశానికి పోటెత్తిన బీసీలు
- బీసీల బతుకులు బాగుండాలంటే మళ్లీ జగన్ రావాలన్న నినాదం
- తణుకు టీడీపీలో ముసలం

	డీబీటీ లబ్ధిదారులు	మొత్తం	నాన్ డీబీటీ లబ్ధిదారులు	మొత్తం
తణుకు	48794	రూ. 159.90 కోట్లు	18362	రూ. 129.74కోట్లు
రూరల్	40710	రూ. 251.54కోట్లు	13737	రూ. 8.52కోట్లు
అత్తిలి	50897	రూ.167.63కోట్లు	15693	రూ. 53.17కోట్లు.
ఇరగవరం	46625	రూ.158.85కోట్లు	15209	రూ. 51.22 కోట్లు

తణుకు అర్బన్: తణుకులో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన నియోజకవర్గ బీసీల ఆత్మీయ సమావేశానికి హాజరైన బీసీల తాకిడికి టీడీపీ జమీందారీ వ్యవస్థ గుండె గుభిల్లుమంది. తణుకు నెక్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ సమావేశానికి నియోజకవర్గ స్థాయిలో 12వేలకు పైగా బీసీలు తరలిరావడంతో వైఎస్సార్ సీపీలో జోష్ పెరగగా, టీడీపీలో గుబులు మొదలైంది. టీడీపీలో ఉన్న బీసీలు సైతం మంత్రి కారుమూరికి అనుకూలంగానే మాట్లాడుతుండడం ఆ పార్టీ వర్గాలను మరింత భయాందోళనలోకి నెట్టేస్తోంది. ప్రజాసంకల్ప యాత్ర ద్వారా ప్రజల కష్టాలు నేరుగా చూసి ఏర్పరచిన సంక్షేమ పథకాలు బీసీ వర్గాల అభివృద్ధికి తోడ్పడడంతో పాటు అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా మంత్రి కారుమూరి పేరొందడం బీసీలు అధికశాతం వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గుచూపుతున్నారనడానికి ఈ సమావేశం నిదర్శనంగా మారింది. అత్యంత వెనుకబడిన కులాలైన బీసీల్లో గత ప్రభుత్వ హయాంలో వారి వారసత్వమంతా కులవృత్తుల్లోనే స్థిరపడే పరిస్థితులు ఉండగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమం, చదువుల విప్లవంతో బీసీలు అభివృద్ధి బాటపట్టారు. దీంతో మెజారిటీ బీసీలు వైఎస్సార్‌సీపీ వైపు నడుస్తుండడాన్ని టీడీపీ పెత్తందార్లు జీర్ణించుకోలేకపోతున్నారు. తణుకు నియోజకవర్గంలో అత్యధికంగా బీసీలు ఉండడం వారు వైఎస్సార్ సీపీకి జైకొట్టడం వంటి పరిస్థితులు టీడీపీ కూటమి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణకు గొంతులో ఎలక్కాయ పడినట్లుగా మారింది.

బీసీ నేతగా మంత్రి కారుమూరి...

మంత్రి కారుమూరి బీసీ నేతగా టీడీపీకి కంచుకోటను ఢీకొట్టి పాగా వేయడమే కాకుండా ఎమ్మెల్యే అంటే ఈ రకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని చేసి చూపించారు. సామాజిక పరంగా కారుమూరి బీసీ అయినప్పటికీ అన్ని కులాలు, అన్ని మతాలకు చెందిన వారితోనే సమానంగా వ్యవహరించడం ఆయనకు పరిపాటి. మహానేత వైఎస్సార్ కారుమూరిని జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేగాను చేస్తే ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏకంగా మంత్రిని చేయడం ఒక బీసీగానే నాకు ఈ అందలం దక్కిందని మంత్రి కారుమూరి పలు కార్యక్రమాల్లో చెబుతున్నారు. బీసీ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సైతం బీసీల బతుకులు బాగుండాలంటే జగనన్నకు అండగా నిలవడమేనని చెప్పడం కూడా బీసీల్లో చైతన్యం కలిగింది.

నియోజకవర్గంలో బీసీలకు అందిన లబ్ధి ఇలా..

తణుకు నియోజకవర్గంలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల్లో బీసీ వర్గాలకు సంబంధించి 32 సంక్షేమ పథకాల్లో డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్) రూపంలో 1,87,026 మందికి రూ. 737.94 కోట్లు అందగా, నాన్ డీబీటీ (నాన్ డైరెక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్) రూపంలో 63,001 మందికి రూ. 242.67 కోట్లుతో కలిపి మొత్తం 2,50,027 మంది బీసీ వర్గాలకు రూ. 980. 61 కోట్లు లబ్ధి చేకూరింది. ముఖ్యంగా అర్హులైన బీసీ వర్గాల్లో 32 పథకాలకు సంబంధించి ఒక్కొక్కరికి 1 నుంచి 5,6 పథకాల్లో ఈ లబ్ధి అందడం విశేషం.

బీసీల ఆత్మీయ సభ సూపర్ సక్సెస్


తణుకు నియోజవర్గ పరిధిలో తణుకులో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశం బీసీ కుటుంబ సభ్యులు అధికసంఖ్యలో తరలిరావడం చాలా సంతోషానిచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు జనంలోకి వెళ్లాయనడానికి ఇదే నిదర్శనం. తణుకులో మంత్రి కారుమూరి అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్న తీరు అద్భుతం.

– గుబ్బల తమ్మయ్య, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్

బీసీలు సీఎం జగన్ వైపే


బీసీల్లో 139 కులాలు ఉన్నాయని బీసీ వర్గాలకే తెలియని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ కులగణన చేయించి 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి చైర్మన్ పదవులు కట్టబెట్టారు. అంతేకాకుండా ఆ కార్పొరేషన్‌లలో 660 మందికి డైరెక్టర్ పదవులు ఇచ్చారు. అదే స్ఫూర్తితో మంత్రి కారుమూరి బీసీలకు అండగా నిలబడ్డారు. దీంతో బీసీల్లో ఎక్కువ శాతం వైఎస్సార్ సీపీవైపు నడుస్తున్నారు.

– పెండ్ర వీరన్న, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్

కూటమి మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు


వంక రవీంద్ర నాథ్, ఎమ్మెల్సీ

తణుకు టౌన్: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2014లో విడుదల చేసిన మేనిఫెస్టోలో 10శాతంకూడా నెరవేర్చలేదని గుర్తు చేశారు. ఎన్నికల ముందు రంగురంగుల మేనిఫెస్టోను విడుదలచేయడం, అనంతరం బుట్టదాఖలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. 2019లో జరిగిన ఎన్నికల నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను భగద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి 99శాతం హామీలను అమలు చేశారని తెలిపారు. మళ్లీ రాష్ట్రంలో వచ్చే ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నేడు మంత్రి కారుమూరి ఎన్నికల ప్రచార ర్యాలీ

అత్తిలి: తణుకు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు, నర్సాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల ఎన్నికల ప్రచారం గురువారం అత్తిలి మండలంలో జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. ఉదయం భారీ మోటారు సైకిల్ ర్యాలీ మంచిలి గ్రామం నుంచి ప్రారంభమై ఆరవల్లి, దంతుపల్లి, ఉనికిలి, లక్ష్మీనారాయణపురం, కంచుమర్రు, ఈడూరు గ్రామాల మీదుగా సాగుతుందని తెలిపారు.

చంద్రబాబుకు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు

తాడేపల్లిగూడెం (టీఓసీ): మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి, లబ్ధి పొందడమే చంద్రబాబు ఏజెండాగా తీసుకున్నాడని, ఇలాంటి చీడపురుగును ఎన్నికలలో ఓడించి తగిన గుణపాఠం చెప్పకపోతే మాలలకు మనుగడ లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం జరిగిన సమావేశంలో మంగరాజు మాట్లాడుతూ చంద్రబాబు ఇప్పుడొచ్చిన మేనిఫెస్టోలో సైతం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు


వర్తకులతో నిర్వహించిన ఆత్మీయసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీని రానున్న ఎన్నికలలో తిరిగి గెలిపించాలని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం అత్తిలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వ్యాపారస్తులు, విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో సంఘ సభ్యులతో మంత్రి కారుమూరి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ లబ్ధి చేకూరే విధంగా ఉందన్నారు. అత్తిలిలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు అందజేసామని, ఇంకా అర్హులు ఉంటే ఎన్నికల అనంతరం ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ముక్కు సత్యనారాయణ, కోటినాథం, ఆకుల చినబాబు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పటాన్ల బాబు, అనుపోజు అప్పలస్వామి, బల్లంకి ఆచారి, ముదపాక బ్రహ్మాజీ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయం

తణుకు టౌన్: వ్యవసాయంలో రైతులకు విత్తనం నుంచి పంటలను విక్రయించే వరకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వేళల్లో అండగా ఉంటూ రైతు పక్షపాత ప్రభుత్వంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలిచిందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో బాగంగా తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి కారుమూరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన అన్ని సేవలను రైతుల గుమ్మంలోనే అందించే ఏర్పాట్లు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో దళారీ వ్యవస్థను తొలగించి ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, ఎంపీటీసీ కాళ్ల సన్యాసిరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల మణికంఠలతో గృహసారథులు పాల్గొన్నారు.

ఐఐటీ, నీట్ అకాడమీలో 22 మందికి సీట్లు

తాడేపల్లిగూడెం రూరల్:పెదతాడేపల్లి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు 22 మంది ఐఐటీ, నీట్ అకాడమీలో సాధించారని ప్రిన్సిపల్ బి.రాజారావు తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి జాబితాలో 49మందికి, రెండవ జాబితాలో 22మందికి సీట్లు లభించాయన్నారు. వీరికి కర్నూలులోని చినత్కార్, గుంటూరులోని అడవి తక్కెళ్ళపాడులో ఐఐటీ, నీట్ పరీక్షలు రాసేందుకు శిక్షణనిస్తారన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా

- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- అలంపురంలో జోరుగా ఎన్నికల ప్రచారం


అలంపురంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు పసల, వడ్డి రఘురాం

పెంటపాడు: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం పెంటపాడు మండలంలోని అలంపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఆయన మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందర్రావు, రాష్ట్ర అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాంతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువత మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి, గూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూలేని అభివృద్ధి జగనన్న ప్రభుత్వంలో జరిగిందన్నారు. సంక్షేమ ప్రభుత్వం కావాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. కోట్లాది కుటుంబాలకు జగనన్న మేలు చేసారన్న సంగతి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అలంపురం గ్రామ పంచాయతీలో రూ. 80 లక్షల నిధులు ఉన్న గ్రామ ప్రజలకు పంచాయతీ పాలకవర్గం ఎటువంటి కనీస వసతులు కల్పించలేదన్నారు. తాగునీరు కూడా అందించలేకపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను ఉపముఖ్యమంత్రి తీవ్రంగా విమర్శించారు. పాకేజీలకు పవన్ అమ్ముడు పోయారన్నారు. ఈ విషయంపై జనసేన కార్యకర్తలు పవన్‌ను నిలదీయాలన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలకు ఏనాడూ న్యాయం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, పార్టీ నాయకులు గోరింట రవివర్మ, జిల్లా మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, కట్టుబోయిన కృష్ణప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు కొలనువాడ అన్నవరం (దత్తుడు), ఏఎంసీ డైరెక్టర్ దెందుకూరి సూర్యానారాయణరాజు, పార్టీ నాయకులు కళ్లేపల్లి గాంధీరాజు, తాతారావు, సీతారామరాజు, రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బీర వెంకటరత్నం, పెనుమర్తి కాశీ, సర్పంచ్ ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, వాకా వెంకట సుబ్బారావు, దర్శిపర్రు సొసైటీ అధ్యక్షులు గుండుమోగుల సాంబయ్య, మర్రే కృష్ణమూర్తి, దేవరశెట్టి రాంబాబు, కొండేపాడు ఎంపీటీసీ సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, గోకా వెంకటేశ్వరరావు, దాసి బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తణుకు: తణుకు మండలం 220 కేవీ దువ్వ–ఉండి టవర్ లైన్ వార్షిక మరమ్మతులు కారణంగా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడీఈ సీహెచ్ రామకృష్ణ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు అనివార్యమైతే తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలోని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

3,690మందికి పింఛన్ల పంపిణీ

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలో బుధవారం 3690మందికి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ తెలిపారు. మొత్తం 12వేల 736మంది ఉన్నారని, మిగిలిన 9046మందికి వారి వారి ఖాతాలకు జమ చేయనున్నట్టు వివరించారు.

తండ్రుల తరపున వారసుల ప్రచారం


వడ్రంగి సంక్షేమ సంఘం కార్యాలయంలో మాట్లాడుతున్న కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం అర్బన్: వైఎస్సార్ సీపీ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా వారి పిల్లలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తాడేపల్లిగూడెం అభ్యర్థి కొట్టు సత్యనారాయణకు మద్దతుగా ఆయన కుమారుడు కొట్టు విశాల్ బుధవారం వడ్రంగి సంక్షేమ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. తన తండ్రిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోమహనరెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ యువనాయకుడు కొట్టు విశాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్రంగి సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

పెంటపాడు: సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కొట్టు సత్యనారాయణ కుమార్తె కాంచన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం అమె ఉదయం, సాయంత్రం పెంటపాడులో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి హైమావతి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, దేవాబత్తుల నాగమణి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి అంజిరెడ్డి, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, నల్లమిల్లి గాంధీరెడ్డి, బండారు నాగు, బస్సుల రెడ్డి, ఆడిటర్ దాసరి శ్రీనివాస్, శివారెడ్డి, పాలూరి సాయిరాం, యూత్ అధ్యక్షులు కొవ్వూరి బాస్కరరెడ్డి, ఎస్సీ నాయకులు దేవాబత్తుల బాబి, ఏఎంసీ డైరెక్టర్లు సలుమూరి ప్రకాష్, కర్రి వరహాలరెడ్డి, కర్రి ప్రియాంకరెడ్డి చదలవాడ శ్రీనివాస్, బండారు రాంబాబు, ఉంద్రాజవరపు గోపి, రెడ్డి సంఘ సభ్యులు, నల్లమిల్లి అప్పిరెడ్డి, ఎస్సీ, బీసీ సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు


అత్తిలి గాంధీబజారులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల వైఎస్సార్ సీపీ నాయకులు


వేల్పూరులో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అల్లుడు దిలీప్ కుమార్

మండలాల్లో జోరుగా వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారాలు

అత్తిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో మీ కుటుంబానికి మేలు జరిగితేనే నాకు ఓటేయండి అన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. బుధవారం అత్తిలి బ్యాంకువీధి, గాంధీబజారు. మెయిన్‌రోడ్డులో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పైబోయిన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలన్నారు. ఓటర్లు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తణుకు ఎమ్మెల్యేగా కారుమూరి వెంకట నాగేశ్వరరావు, నర్సాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ కూనపరెడ్డి జయరాజు, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మండల పార్టీనాయకులు , గారపాటి నాగరాజు, రంభ సూరిబాబు , తమ్మాబత్తుల రాము, కంకటాల సతీష్, కాసగాని చిన్నా, దాసరి శ్రీను, యడ్లపల్లి దుర్గారావు, యడ్లపల్లి మణికుమార్, ఇల్లూరి సంపదరావు, రావూరి సత్యనారాయణ, తీర్థాల శ్రీనివాస్, బుద్దరాతి దొరబాబు పాల్గొన్నారు.

వేల్పూరులో మంత్రి అల్లుడు దిలీప్ కుమార్ ఎన్నికల ప్రచారం

తణుకు టౌన్: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బుధవారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అల్లుడు దిలీప్ కుమార్ ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్లుగా వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను గడప వద్దకే అందజేశామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, ఎంపీటీసీ సభ్యులు చంద్రు శ్యామల, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తేతలిలో ఎస్సీ నాయకుల ప్రచారం...

ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ తేతలి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటనాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికి తిరిగి తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, సొసైటీ అధ్యక్షుడు పీ సతీష్ రాజు, కోట స్వామీజీ, దారం శ్రీను, వలవల కిషోర్, భూపతిరాజు రామకృష్ణంరాజు, కోట దుర్గారావు, నక్కా ధనరాజు పాల్గొన్నారు. దువ్వ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు ఎస్ గోపాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు సీహెచ్ సునీల్, కాపకాయల ప్రసాద్ పాల్గొన్నారు.

జగన్ అంటే నమ్మకం

సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందించిన నాయకుడు నువ్వే మా జగనన్న. మళ్లీ నువ్వే సీఎంగా రావాలి. మా బతుకులు మరింత బాగుపడాలి. నువ్వు చెప్పావంటే చేస్తావు. అమలు చేయని హామీలను చంద్రబాబు ఎన్ని ఇచ్చినా ఏం ప్రయోజనం. మాకు జగనన్నే కావాలి. పేదల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి మళ్లీ జగనే సీఎంగా రావాలి అంటూ ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు విచ్చేసిన పలువురు జగన్‌పై తమ అభిమానాన్ని తెలియజేశారు.

– ఏలూరు (టూటౌన్)/ఏలూరు రూరల్


ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో సీఎం జగన్ సభకు హాజరైన జనం

జగనన్న వెంటే మహిళా లోకం



మహిళల ఆర్థికాభివృద్ధికి జగనన్న ఎంతో కృషి చేశారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా, ఈబీసీ, కాపు నేస్తం, స్త్రీ నిధి రుణాలు, వ్యాపారాలకు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారంతో మహిళలను శక్తిమంతులను చేశారు. మహిళా లోకం సీఎం వై.ఎస్. జగనన్న వెంటే ఉంటుంది.

ఎం.ఝాన్సీ, డ్వాక్రా సభ్యురాలు, ఏలూరు

దళారీ వ్యవస్థను రూపుమాపారు



దళారీ వ్యవస్థను రూపుమాపి అర్హుల బ్యాంకు ఖ్యాతాలకే నేరుగా సంక్షేమ లబ్ధి అందించిన వ్యక్తి వైఎస్ జగన్. అర్హత ఉంటే చాలు పథకం పట్టు అన్నట్లుగా వలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా పథకాలను ఇంటి ముంగిటకు తెచ్చిన గొప్ప సీఎం వైఎస్ జగన్.

– దెక్కత జయరామిరెడ్డి, ఏలూరు

ఇంతటి సంక్షేమాన్ని చూడలేదు



నాకు ఊహ తెలిసిన తర్వాత ఇంత అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్నడూ చూడలేదు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేదల పాలిట దేవుడు సీఎం వైఎస్ జగనన్న. మళ్లీ ఆయన్ను సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

– దాకారపు తంబి, వెంకటాపురం, ఏలూరు

నూర్ బాషాలకు ప్రాధాన్యత



రాష్ట్రంలో నూర్ బాషాలకు ప్రాధాన్యత ఇచ్చిన మహానాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. కనీస గుర్తింపు లేని మాకు నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో స్థానం కల్పించారు.

– షేక్ బాజీ, జిల్లా కన్వీనర్, నూర్ బాషా దూదేకుల ముస్లిం సంఘం, 29వ డివిజన్, ఏలూరు

అర్హత ఉంటే చాలు..



గత పాలకులకు భిన్నంగా ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటికే అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే. గత ప్రభుత్వాలలో రేషన్ కార్డు కావాలన్నా నాయకుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది.

– సుగ్గు సూరిరెడ్డి, 15వ డివిజన్, ఏలూరు

అమ్మ ఒడితో భరోసా



అమ్మ ఒడి పథకం ద్వారా పిల్లల చదువుకు భరోసా కల్పించిన మా అన్న వైఎస్ జగన్. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించారు. చెప్పిన విధంగా పిల్లల చదువుకు పూర్తి స్థాయి బాధ్యత తీసుకున్న గొప్ప మనసున్న వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మాత్రమే.

– కె.పద్మ, వెంకటాపురం, ఏలూరు

బలహీనవర్గాలను ఆదరించారు



గత పాలకులు మమ్మల్ని చూస్తేనే అవహేళనగా మాట్లాడేవారు. సీఎం వైఎస్ జగన్ మాత్రమే మమ్మల్ని ఆదరించారు. ఆయన రుణం ఎన్నటికీ తీర్చుకోలేం. అట్టడుగున గుర్తింపు లేకుండా ఉన్న మాకు అన్ని విధాలుగా మేలు చేసిన జగనే మళ్లీ సీఎంగా రావాలి.

– కింజంగి రాజు, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, 31వ డివిజన్, ఏలూరు

జగన్ వెంటే కొల్లేరువాసులు



కొల్లేరు ప్రాంతాన్ని పరిరక్షించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్. ఆయన వచ్చిన నాటినుంచి మేము ఎంతో ప్రశాంతంగా జీవించగలిగాం. కొల్లేరు ప్రాంత సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే. అందుకే కొల్లేరు ప్రాంత వాసులమంతా జగన్ వెంటే నడుస్తాం.

– ముంగర తిమోతి, పైడి చింతపాడు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు

అసత్య ప్రచారం మానుకోవాలి

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: రాష్ట్రంలో రైతన్నకు మంచిచేసే పనిలో జగనన్న ఉండగా, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు అసత్యప్రచారం ఏమాత్రం తగదని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన పెంటపాడు మండలం అలంపురంలో ఎన్నికల ప్రచారం భాగంగా ప్రజలతో మాట్లాడారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న బాబు రైతులకు ఉపయోగపడే ఏ పథకం ప్రవేశపెట్టకపోగా వారిని దూషించారన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకొనేలా చంద్రబాబు రైతుల కష్టార్జితాన్ని దోచుకొన్నాడన్నారు. కాగా నేడు రైతు భరోసా, రైతులకు రుణాలు, కౌలు రైతుల చట్టం తదితర పథకాలను జగన్ అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు అసత్యప్రచారం చేస్తున్నారన్నారు. జగనన్న రైతులకు ఏ మేలు చేశారో రాష్ట్రంలోని ఏ రైతునడిగినా చెపుతారన్నారు. కేంద్రప్రభుత్వం రైతుల పరిష్కారం కోసం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొస్తే దానికి మద్దతు తెలపకుండా చంద్రబాబు జగన్‌పై అసత్యప్రచారం చేస్తున్నాడన్నారు. కాగా కూటమి మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్ తప్ప, బీజేపీ ప్రతినిధి పాల్గొనకపోవడం అందరికి తెలుసన్నారు. చంద్రబాబుపై బీజేపీకి నమ్మకం లేదన్న సంగతి దీనిని బట్టి తెలుస్తోందన్నారు. 2014లో కూడా బీజేపీతో జతకట్టి అధికారం పొంది ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలు నెరవేర్చలేదన్న సంగతికి బీజేపీకి తెలుసని, అందుకే ప్రధానమంత్రి మోడీకి కూడా చంద్రబాబు అంటే పూర్తి నమ్మకం కలగటం లేదన్నారు.